మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 25 | ఆగస్టు | 2023 | పేజీలు : 7

## బండి సంజయ్ గారూ..

# గ్రానైట్ అక్రమాల సంగతేంటి..?

### గతంలో అక్రమ గ్రానైట్ వ్యాపారంపై నిప్పులు చెరిగి.. ఇప్పుడు మౌనమెందుకు..?

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి




కరీంనగర్, ఆగస్టు 24 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లాలో అక్రమ గ్రానైట్ మాఫియా కొనసాగుతోందని, వారి నిర్వాకం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయల గండి పడుతోందని గతంలో నిప్పులు చెరిగిన ఎంపి బండి సంజయ్‌కుమార్ ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ప్రశ్నించారు. అక్రమ గ్రానైట్ వ్యాపారస్తుల ఆటకట్టించే వరకు విశ్రమించేది లేదని ప్రకటనలిచ్చిన ఆయన ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జోజిరెడ్డి మాట్లాడుతూ అక్రమ గ్రానైట్ వ్యాపారం పట్ల గతంలో బండి సంజయ్ వ్యవహరించిన తీరుకు తాము సంతోషించామని, కానీ రానురాను అతను వాటి ఊసు కూడా ఎత్తడం లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎంపీనే రంగంలోకి దిగాడంటే గ్రానైట్ మాఫియా పనైపోయిందని ఊహించామని, కానీ ఇదంతా ఆరంభ శూరత్వమేనని అంతిమం వరకు కొనసాగలేదని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఇడి, సిబిఐలు దర్యాప్తు చేసినప్పటికీ అది తేలిపోయిందని భావించాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో బిజెపి నాయకులు పేరాల శేఖర్, భేతి మహేందర్ రెడ్డిలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు సాగుతోందన్న ప్రచారం జరుగుతోందని, బండి సంజయ్ ఫిర్యాదులు దర్యాప్తు సంస్థలకు పంపనే లేదని జోజిరెడ్డి పేర్కొన్నారు. ఆయన కేవ లం కేంద్ర మంత్రులకు మాత్రం ఫిర్యాదు చేశారని, చట్టబద్ధమైన దర్యాప్తు సంస్థల దృష్టికి గ్రానైట్ వ్యవహారాల గురించి తీసుకుపోలేదన్నారు. వైసీపీ నేత సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన

మిగతా 2లో..

## దళితబంధు యూనిట్‌ను

# పరిశీలించిన కలెక్టర్



ఇల్లందకుంట, ఆగస్టు 24 (మనం న్యూస్)ః మండల కేంద్రంలో దళిత బంధు పథకం కింద ఏర్పాటు చేయనున్న డైరీ ఫామ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ బి.గోపి గురువారం పరిశీలించారు. 16 మంది లబ్ధిదారులు ఉమ్మడిగా ఏర్పాటు చేయబోతున్న ఈ డైరీ ఫామ్‌ను పరిశీలించి ఆయన లబ్ధిదారుల కొటేషన్ త్వరగా పంపించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జునను ఆదేశించారు. పది రోజుల్లో గేదెలను తీసుకువచ్చి యూనిట్లను ప్రారంభించాలని లబ్ధిదారులను సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రాజు, తహసీల్దార్ రాణి, ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మంత్రి గంగుల ఇంటి ముట్టడికి యత్నం

### అరెస్టు చేసిన పోలీసులు

### బిజెపి శ్రేణులు, పోలీసులకు మధ్య తోపులాట



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 24 (మనం న్యూస్)ః ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ జిల్లా బిజెపి నేతలు గురువారం మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. గంగుల ఇంటి వైపు చొచ్చుకువెళ్లడానికి ప్రయత్నించిన బిజెపి నేతలు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో మంత్రి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. నిరసన కార్యక్రమానికి బయలుదేరిన పలువురు నాయకులు, కార్యకర్తలను జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బిజెపి శ్రేణులను కరీంనగర్ పిటిసికి తరలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను, ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. 2014, 2019 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను నేటికీ సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ సర్కార్ ఉందని పేర్కొన్నారు. బూటకపు, మాయమాటలతో ప్రజానీకాన్ని మభ్యపెడుతూ గోసపెడుతున్న కెసిఆర్ సర్కార్‌కు ఎక్స్‌పైర్ డేట్ దగ్గరపడిందని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్న పార్టీలను, ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కేందుకు కెసిఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు , నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయడంలో కెసిఆర్ సర్కార్ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ముఖ్యంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన ప్రజలు ఎంతో మంది ఉన్నా నేటికీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించిన దాఖలాలు లేవన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ , మంత్రి గంగుల వైఫల్యం అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనేక మోసపూరితప్రకటనలు చేస్తున్నారని, బీసీ బంధు, మైనారిటీ బంధు, గిరిజన

మిగతా 2లో..

# దళిత బంధు యూనిట్లను పరిశీలించిన కలెక్టర్



జమ్మికుంట, ఆగస్టు 24( మనం న్యూస్): దళిత బంధు యూనిట్లను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ బి గోపి గురువారం జమ్మికుంట పట్టణానికి

## స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు

వచ్చిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు స్వాగతం పలికి, బొకేను అందజేసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం కలెక్టర్ దళిత బంధు లబ్ధిదారులైన బూడిద సమ్మక్క, అరికెళ్ల స్రవంతి, బూడిద వంశీ కృష్ణ, లు కలిసి యూనిట్ గా.ఏర్పాటుచేసిన, సంయుక్త ఎంటర్ప్రైజెస్, ఎలక్ట్రానిక్స్ షాపును సందర్శించారు.లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్న లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన దళిత బంధు పథకం ద్వారా ఆర్థికంగా పురోగతిని, సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ బి గోపి, ఎస్సీ, కార్పొరేషన్ ఈ,డి నాగార్జున, స్పెషల్ ఆఫీసర్, సురేష్, హుజురాబాద్ రెవెన్యూ సబ్ డివిజనల్ అధికారి, రాజు జమ్మికుంట తహసిల్దార్, రజిని, ఎం,పీ,డీ,వో, కల్పన, ఆర్, ఐ, లు, తిరుపతి, సంతోష్ కుమార్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం



జమ్మికుంట ఆగస్టు24( మనం న్యూస్) జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు కు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి తమని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ జేఏసీ నాయకుల తో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది రాజేందర్, ఎ సారయ్య, రాజు, సంపత్, సదశివారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రాముని గుండాలను సందర్శించిన తుల్జాపూర్ ఎమ్మెల్యే

గోదావరిఖని,ఆగష్టు 24 (మనం న్యూస్): బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రాముని గుండాలు, జనగామ శివాలయంలను మహారాష్ట్ర తుల్జాపూర్ ఎమ్మెల్యే రానా జగదీష్ సింగ్ పాటిల్ సందర్శించారు.గురువారం రామగుండం నియోజకవర్గంలోని జనగామ మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. అనంతరం జనగామ గ్రామంలోని అతి ప్రాచీనమైన శివాలయంతో పాటు రాముని గుండాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు రావుల రాజేందర్,రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ ,ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కోదాటి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు సంపంగి శ్రీనివాస్, మిట్టపల్లి సతీష,నాయకులు సునీల్,కుమార్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల అర్బన్, ఆగస్ట్ 24 (మనం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, స్థానిక కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ, కమిషనర్ ఎండి. అయాజ్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, పారిశుధ్య, పారిశుధ్యేతర సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది చెత్తతో సహవాసం చేస్తూ విధులు నిర్వర్తించాల్సి ఉన్న కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని తెలిపారు. అనారోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన కొత్త జయపాల్ రెడ్డి
## భారీగా తరలివెళ్లిన అనుచరగణం



కరీంనగర్, ఆగస్టు 24 (మనం న్యూస్)ః మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి జయపాల్ రెడ్డికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జయపాల్‌రెడ్డి అభిమానులు దాదాపు రెండు వందలకు పైగా వాహనాల్లో గాంధీభవన్‌కు తరలివెళ్లారు. ఆయన చేరిక సందర్భంగా గాంధీ భవన్‌లో అభిమానుల కోలాహలం మొదలైంది. గురువారం సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో జయపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పిన అనంతరం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా త్వరలో కరీంనగర్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ గురించి చర్చించారు. అంతకుముందు గాంధీ భవన్‌కు చేరుకున్న జయపాల్‌రెడ్డి అభిమానులు ఆయన అక్కడకు చేరుకునే సరికి స్వాగత ఏర్పాట్లను ఘనంగా చేపట్టారు. జయపాల్‌రెడ్డి గాంధీభవన్‌కు చేరుకోగాలనే హర్షధ్వానాల మధ్య గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు.

## పాఠశాలకు మానిటర్ వితరణ



వెల్గటూర్,ఆగస్టు 24(మనం న్యూస్) ఎండ పల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కంప్యూటర్ మానిటర్ ను పాఠశాల ఉపాద్యాయునికి అందజేశారు.ఈ సంధర్భంగా వారు శైలెందేర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి, మాజీ సర్పంచ్ సింగతీ వెంకట స్వామి, మన్నే జితేందర్, సింగతీ శ్రీనివాస్, వెనింక శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



వెల్గటూర్, ఆగస్టు 24(మనం న్యూస్): హామీల అమలు లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బీఎస్పీ నియోజక వర్గ ఇంఛార్జి నక్క విజయ్ కుమార్ విమర్శించారు.గురువారం ఎండ పల్లి మండలం లోని రాజారాం పల్లి గ్రామంలో గడప గడపకు గజరాజు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హామీల అమలలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని, పేదలకి డబుల్ బెడ్ రూం పథకం,దళితుల కి మూడు ఎకరాల పథకాలు అటకెక్కాయని అన్నారు.నియోజక వర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన లో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.బీఎస్పీ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని,రాబోయేది బీఎస్పీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గొల్లపల్లి మండల అధ్యక్షులు కల్లెపెల్లి తిరుపతి, రాజారాంపల్లి గ్రామ అధ్యక్షులు మంతెన సాయి కుమార్, బివిఎఫ్ మండల కన్వీనర్ మంతెన శేఖర్, స్వామి, సోషల్ మీడియా కో కన్వీనర్ బచ్చల అంజి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ కు కంప్యూటర్ అందజేత




కరీంనగర్, ఆగస్టు 24( మనం న్యూస్): మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించడానికి స్వదేశీ సేంద్రియ వ్యవసాయ శిక్షణ మరియు అభివృద్ధి దిగ్గజం గ్రామ భారతి సంస్థ కరీంనగర్ తెలంగాణ ఆధ్వర్యంలో 40వేల విలువ కల్గిన లెనోవో థింక్ పాడ్ కంప్యూటర్ ను స్థానిక హౌజింగ్ బోర్డు కాలనీలో సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు బహుకరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి రాజా రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు సముద్రాల జనార్ధన్ రావు, జిల్లా అధ్యక్షులు ఆలయన్స్ గవర్నర్ గాలిపల్లి నాగేశ్వర్, గ్రామ వికాస్ భాధ్యులు జిన్నా సత్యనారాయణ రెడ్డి,సరస్వతి శిశు మందిర్ కార్యదర్శి కొల అన్నా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజమౌళి,ఉపాధ్యాయులు, విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ పత్రాలు దగ్ధం చేసిన ఏఎన్ఎంలు

## సమ్మె శిబిరంలో సొమ్మసిల్లిన ఎఎన్ఎం దీప

## పరామర్శించిన సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు

## ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

## ఏఐటియూసీ హెచ్చరిక

పెద్దపల్లి, ఆగష్టు 24 (మనం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా సెకండ్ ఎఎన్ఎంలు గత 16ఏళ్లుగా కంట్రాక్టు ఉద్యోగులుగా సేవ అందిస్తున్న మమ్ములను రెగ్యులర్ చేయాలని 9రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ పత్రాలను గురువారం దగ్ధం





చేశారు. ఈకార్యక్రమానికి సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, ప్రధాన కార్యదర్శి కడారి సునిల్ హాజరై మాట్లాడారు. 9రోజుల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంలు నిరవదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఇంత వరకు స్పందన లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.గురువారం నోటిఫికేషన్ పత్రాలు దగ్ధం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ రద్దు చేసి ఏలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం నోటిఫికేషన్ రద్దు చేసి అందరినీ భేషరతుగా రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం, ఏఐటియూసీ యూనియన్ జిల్లా నాయకులు,స్వరూప రాణి సుజాత, సునిత, రమాదేవి, అరుణ, శారద, సునిత, రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి కాంగ్రెస్ టికెట్ కేటాయించండీ గెలిచితీరుతా

### ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని

### బొల్లిస్వామి అప్లికేషన్ దాఖలు

### సామాజిక సేవలో ముందుంటా బొల్లిస్వామి



ధర్మారం, ఆగష్టు 24(మనం న్యూస్): ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలతో ఎప్పుడు మమేకమై ముందుంటానని బొల్లి స్వామి అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని బొల్లి స్వామి గాంధీ భవన్‌లో స్టేట్ సెక్రటరీ భాస్కర్‌కు గురువారం అప్లికేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్‌లో గత 15ఏళ్లుగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నానని బొల్లి స్వామి అన్నారు. పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా, ఎంపీటీసీగా, సింగిల్‌విండో డైరెక్టర్‌గా, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులుగా, కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా ఉంటూ ఎన్నో సేవలు అందించానని, సామాజిక సేవలో కులాంతర ,మతాంతర వివాహాలు తన స్వంత ఖర్చులతో గత 30ఏళ్లుగా సామాజిక సేవలో ముందున్నానని తెలిపారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని బొల్లి స్వామి కోరారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ తరుపున గెలిచి తీరుతానని ధీమ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి టికెట్ కేటాయిస్తే పేదలకు మరిన్ని సేవలు చేసేందుకు ఎప్పుడూ ముందుంటానని బొల్లిస్వామి తెలిపారు.

# ఈవిఎంలపై అవగాహన సదస్సు



శంకరపట్నం, ఆగష్టు 24 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో ఈవిఎం మండల అధికారి రాధా రాజకుమార్‌ల ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులకు ఈవిఎం, ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు, పవిత్రమైన బాధ్యత అన్నారు. మన విలువైన భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ ఆఫీసర్ వెన్నం సంపత్, మాజీ ఉపసర్పంచ్ బూర్ల లక్ష్మి, వెన్నం కొమరవ్వ, రౌతు యశోద,పైడిపల్లి అనిల్,పొన్నం పవన్,చలిగంటి సారయ్య, బూడిద కనకయ్య, ముప్పు కొమరయ్య, చలిగంటి కొమురయ్య,ఇజ్జగిరి ఐలయ్య, కన్నం సారంగపాణి,పైడిపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



మంచిర్యాల,24, ఆగస్టు : ( మనం న్యూస్ ): మంచిర్యాల నియోజకవర్గం లోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో 22వార్డ్ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ రఫీ, కర్నె శ్రీనివాస్ లు గురువారం బిఆరెస్ పార్టీ లో చేరారు.సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ పథకాలను ఆకర్షితులై తాము బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. వారికి మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్ లు బారసా కండువాలు కప్పి పార్టీ లోకిఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తో పాటు ఇతర బారసా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులుగా ఎల్లప్ప



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 24 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షులుగా గోనె ఎల్లప్ప నియమితులయ్యారు. ఈ మేరకు చేనేత సెల్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా గోనె ఎల్లప్ప మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నేతలు కెకె.మహేందర్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



# పద్మశాలి శంఖారావాన్ని విజయవంతం చేయాలి

చిగురుమామిడి, ఆగస్టు 24 (మనం న్యూస్)ః సెప్టెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావం కార్యక్రమానికి పద్మశాలి కులస్తులు భారీగా తరలిరావాలని పద్మశాలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పద్మశాలి శంఖారావం పోస్టర్‌ను వారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల 3న నిర్వహించే పద్మశాలి శంఖారావం కు రాష్ట్రం నుండి అన్ని జిల్లాల వారీగా పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి. ఆర్గనైజింగ్ కార్యదర్శి వో డ్నాల రవీందర్, ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా కార్యదర్శులు చిలుక నరసప్ప, దీకొండ లక్ష్మీనారాయణ, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, కార్పొరేటర్ వేముల చంద్రశేఖర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి ప్రవీణ్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి మంచికట్ల కనకయ్య, మండల నాయకులు మోర సత్యనారాయణ, అంబటి బిక్షపతి, మోర ప్రవీణ్, దాసరి రమేష్,బైరి శ్రీనివాస్, దాసరి సదానందం,మోర కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

పెద్దపల్లి, ఆగష్టు 24 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన బీసీ,ఈబీసీ విద్యార్థినీ, విద్యార్థులు 2023-24విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ (రెన్యువల్/ప్రెష్) స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా డిసెంబర్ 31లోగా రిజిష్టర్ చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, కళాశాల ప్రన్సిపాల్స్ తమ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ స్కాలర్ షిప్‌లు పొందుటకు, దరఖాస్తు చేసుకొనుటలో ప్రోత్సహించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి ఆప్రకటనలో కోరారు.

# హిందూ స్మశానవాటికను పట్టించుకోరా..?

**- విద్యుత్ దహన సంస్కారాల యంత్రం అమలులోకి తీసుకురావాలి**

**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**



గోదావరిఖని,ఆగష్టు 24 (మనం న్యూస్): గోదావరి నడి ఒడ్డున హిందూ స్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేక సమాధులు కనుమరుగవుతున్నా పాలకులు,అధికారులు పట్టించుకోవడంలేదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ బృందం రేణికుంట్ల నరేంద్ర, బూడిద హర్ష, వెంకటేష్, భారత్, శ్రీనివాస్ తదితరులతో కలిసి స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ స్మశానవాటిక పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనిన్నారు. గత ఏడాది జూలై 22న భారీ వర్షాలతో వరదల కారణంగా గోదావరి ఉధృతంగా రావడంతో స్మశానం మొత్తం నీట మునిగిపోయిందన్నారు. వరద వల్ల స్మశానం ఒకవైపు ఉన్న కాంపౌండ్ వాల్ తో పాటు ప్రధాన ద్వారం కూలిపోయిందని, బాత్రూమ్ లు, పైప్ లైన్లు, విద్యుత్, రోడ్లు అంత చెడిపోయినయని అన్నారు.ఈ విషయాన్ని అధికార



యంత్రాంగానికి తెలియజేస్తే కౌన్సిల్ లో 60 లక్షల రూపాయల ఆమోదం పొంది అభివృద్ధి చేస్తామని చెప్పిన పాలకులు అభివృద్ధి చేయకుండ అట్టి నిధులను ఎటు మల్లించారని ప్రశ్నించారు.ఈ ఏడాది కూడా జూలైలో వచ్చిన భారీ వర్షాలతో మొత్తం స్మశానం అంత అస్తవ్యస్తంగా మారిందన్నారు.అదే విధంగా దాదాపు విద్యుత్ క్రిమేషన్ మిషన్ (బర్నింగ్ డేడ్ బాడీ యంత్రం) కి 30 లక్షల దాకా నిధులు విడుదల చేసి కొనుగోలు చేసి పది ఏళ్ల అయిన అట్టి యంత్రం తుప్పు పడుతున్న దానినీ అమలులోకి తీసుకురావడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా విద్యుత్ దహన సంస్కారాలు చేసే మిషన్ కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుకు దాదాపు 30 నుండి 40 లక్షల వరకు నిధులతో నిర్మాణం చేసి శిధిలావస్థకు చేరుతున్న ప్రారంభానికి నోచుకొకపోవడం బాధాకరమన్నారు. మహిళలకు, పురుషులకు వేరు వేరు శాశ్వతమైన బాత్రూంలు, మంచి నీటి సౌకర్యం, స్నానం,బట్టలు మార్చుకొనికి గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా నగర మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు స్పందించి శ్మశానవాటికను సందర్శించి వర్షాలతో స్మశాన వాటిక మునగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 24 (మనం న్యూస్)ః భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ జూనియర్ కళాశాలలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న, ఎస్ఎఫ్ఐలో చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోడిషెట్టి అభిలాష్ ,అరవింద్ ,నవీన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలి

**ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం**




జగిత్యాల, ఆగస్ట్ 24 (మనం న్యూస్)ః విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించవని ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం తెలిపారు. గురువారం స్థానిక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో ట్రాఫిక్ నియమాలు, గుర్తులు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్, డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి, ఈ- చాలన్ ద్వారా జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. మైనర్‌లు వాహనాలు నడిపి ప్రమాదం సంభవిస్తే, వారి తల్లి దండ్రులతో పాటు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ నియమాలకు సంబందించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై కృష్ణ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కెసిఆర్ గద్దె దిగడం ఖాయం

**మొహాలి ఎమ్మెల్సీ శశాంక్ త్రివేది**



చిగురుమామిడి, ఆగస్టు 24 (మనం న్యూస్)ః రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ గద్దె దిగడం ఖాయమని మొహాలి ఎమ్మెల్సీ శశాంక్ త్రివేది వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సాగుతోన్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, బిజెపికి అధికారం అందించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా గురువారం చిగురుమామిడి మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా 39 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ సిఆర్ఎఫ్ నిధులతో ఇందుర్తి-హుస్నాబాద్, ఇందుర్తి-గాగిరెడ్డిపల్లి వరకు నిర్వహిస్తోన్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివేది మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ను గద్దె దించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేసే ప్రతి పథకాన్ని బూత్ స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. గత ఎన్నికల సమయంలో కెసిఆర్ ఇచ్చిన హామీలను విస్మరించిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్, కో-కన్వీనర్ గుర్రాల లక్ష్మా రెడ్డి, జనగామ వేణుగోపాల్, హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, బిజెపి మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగొని సతీశ్, మండల ప్రధాన కార్యదర్శిలు పైడిపెల్లీ శ్రీనివాస్, పోలోజు సంతోష్, ఉపాధ్యక్షులు బోయిని వంశీ, కంది శంకర్, పెందోట రఘునాథ చారి, భూదర్ది మహేందర్, కార్యదర్శులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గుల్ల కిష్టయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గర్దస్ సతీష్, ఇందుర్థి-2 ఎంపీటీసీ చంద్రకళ, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతను విస్మరించిన పాలకులకు గుణపాఠం చెప్పాలి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీఉల్లాఖాద్రి**



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 24 (మనం న్యూస్)ః దేశ వ్యాప్తంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సంవత్సరానికి లక్ష ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సిఎం కెసిఆర్ హామీలిచ్చి యువతను మోసం చేశారని, రాబోయే ఎన్నికల్లో యువతను విస్మరించిన పాలకులకు తగిన రీతిలో గుణపాఠం చెప్పకతప్పదని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీఉల్లాఖాద్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ సమావేశం జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఖాద్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగుల వయస్సు పెరిగిపోతోందని, చదివిన చదువుకు ఉద్యోగావకాశాలు రాక కృంగిపోతున్నారన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువులకోసం చేసిన అప్పులు తీర్చలేక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ప్రధాని నరేంద్రమోడీ బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఏటా కోటి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పాడని,తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నిక లకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి కాగితాలకే ఎందుకు పరిమితమయ్యాయన్నారు. రాష్ట్రంలో చదవుకు తగ్గ ఉద్యోగ, ఉపాధి కల్పించాలని అడుగుతుంటే, పనికి మాలిన పథకాలు పెడుతూ పౌర సమాజాన్ని పక్కదోవ పట్టించి నిస్సిగ్గుగా ఎన్నికల నగారా మోగిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ యువతను మోసం చేసిన ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు నిరుద్యోగ యువతీ, యువకులు సమాయత్తం కావాలని వలీ ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి, నాయకులు వెంకటేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన షిర్డీ సాయి బాబా ఆలయం

### బాబాను దర్శించుకున్న భక్తులు



మంచిర్యాల,24,ఆగస్టు(మనం న్యూస్ )మంచిర్యాల పట్టణం లోని బస్టాండ్ ఏరియా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న షిర్డీ సాయి బాబా ఆలయం లో గురువారం భక్తులతో సందర్శన తో కిటకిట లాండింది.. శ్రావణ మాసం కావడం తో ఆలయం మొత్తం భక్తులతో నిండిపోయింది.. ఉదయం తెల్లవారు ఝామునుంచే బాబా భక్తులు వేల సంఖ్యలో షిర్డీ బాబాను దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు. అదేవిధంగా ఆలయం లోని శివుడు వినాయకుడు, ఇంకా ఇతర దేవుళ్ళకు కూడా మొక్కుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ఈనెల 30 వ తేదీన ఆలయం లో అన్నదానం, స్పెషల్ పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ కార్య నిర్వాహకులు గడప శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బిజెవైఎం మండల ఉపాధ్యక్షులుగా సాయికుమార్



మానకొండూరు, ఆగస్టు 24 (మనం న్యూస్)ః భారతీయ జనతా యువమోర్చా మానకొండూరు మండల ఉపాధ్యక్షులుగా దేవంపల్లి గ్రామానికి చెందిన కాల్వ సాయికుమార్‌ను నియమిస్తున్నట్లు బిజెవైఎం మండల అధ్యక్షులు భాషాబోయిన ప్రదీప్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సాయికుమార్‌కు ఉత్తర్వులు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మియాపురం లక్ష్మణచారి, ఆసరి రమేష్ యాదవ్, సతీష్, రేణిగుంట సాగర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృద్ధాశ్రమం, స్వధార్ హోంను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి వేంకటేష్



కరీంనగర్ లీగల్, ఆగస్టు 24 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వేంకటేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగులతో మాట్లాడుతూ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని, పండ్ల పంపిణీ చేశారు. అనంతరం నగరంలోని స్వధార్ హోంను పరిశీలించి, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేష్ మాట్లాడుతూ ఆశ్రమంలోని బాలికలను వీలైనంత త్వరితగతిన పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఆషాడపు శ్రీనివాస్, తణుకు మహేష్, పాల్గొన్నారు.

# భారతావని కీర్తిని నలుదిశలా చాటిన ఇస్రో

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో

### ఘనంగా జయహో చంద్రయాన్-3 వేడుకలు

కొత్తపల్లి, ఆగస్టు 24 (మనం న్యూస్)ఃచంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రమండలంలో ప్రవేశపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు భారతావని కీర్తిని నలుదిశలా చాటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మన దేశ శాస్త్రవేత్తలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపుందని, ఇతర దేశాల్లోని సాంకేతిక రంగానికి మన శాస్త్రవేత్తలు మార్గదర్శకంగా నిలుస్తున్నారని కొనియాడారు. కరీంనగర జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జయహో చంద్రయాన్-3 పేరిట వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాంకేతిక రంగ విశిష్టత చంద్రయాన్-3తో మరోసారి బహిర్గతమైందన్నారు. దేశ శాస్త్ర వేత్తలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సాంకేతిక రంగం పట్ల దృష్టి సారించి నూతన శకానికి బీజం వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో చల్మెడ ఆత్మీయ సమావేశం



వేములవాడ టౌన్, ఆగస్టు 24 (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డితో కలిసి వేములవాడ రూరల్, కోనరావుపేట మండలాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల మార్గదర్శకాలతో కలిసికట్టుగా ముందుకు నడుద్దామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషిచేస్తానని, అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ జడ్పిటిసి సభ్యులు ఏష వాణి-తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవ రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శి మంతెన సంతోష్, వేములవాడ రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏష తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, వేములవాడ రూరల్ మండలం సర్పంచులు తిరుపతి, మొగిలి ఏళ్లవ్వ , జయపాల్ రెడ్డి, యమా సుమతి, తిరుపతి, లచ్చన్న, సత్తన్న, లక్ష్మి, హుస్సేన్, ఎంపిటిసి సభ్యులు నర్సవ్వ, తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరాజు, శంకర్, కోనరావుపేట మండల సర్పంచులు చెన్నమనేని వంశీధర్ రావు, సురేష్ యాదవ్, మాట్ల అశోక్, కొమ్ము స్వప్న దేవరాజు, అరే లత మహేందర్, బొజ్జ వసంత మల్లేశ్, పోకల రేఖ సంతోష్, కాదాసు సంతోష్, తుమ్మల యమున మహేష్, బాస లావణ్య శ్రీనివాస్ , ఉప్పుల దేవ లక్ష్మి శంకర్, వెలిశల సంతోష్, అనుపాటి భారతి బాపురెడ్డి, కోక్కుల భారతి నర్సయ్య, కదిరే శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీను, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిఎస్పీ పట్టణ అధ్యక్షులుగా రవీందర్

మందమర్రి, ఆగస్టు 24 (మనం న్యూస్)ః బహుజన సమాజ్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షునిగా స్థానిక 16వ వార్డుకు చెందిన చిలువేరి రవిందర్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్ తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ కమిటిని ఎన్నుకున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా బిఎస్పీలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన రాజ్యధికారం కోసం, చెన్నూర్ నియోజకవర్గంలో నీలిజెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు పులిపాక శ్రీనివాస్, చొప్పదండి అశోక్, కన్నూరి కృష్ణ, గరిగె వెంకటేశ్వర్లు చెలకల శ్రీకాంత్, ఆరె వరుణ్, నూనె రవితేజ, బబ్బెర ప్రవీణ్ కుమార్ చిలుమల రహూల్, మాస్ బరత్ రాజు వడ్లకొండ సనత్, అల్వాల అనిల్ మాస్ సిద్దార్థ, చొప్పదండి సాయి శ్రీలాన్ ములకుంట్ల అరవింద్, మామిడి వాస్ ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్‌లో పాల్గొన్న మేస్త్రీలు, కూలీలు



కరీంనగర్, ఆగస్టు 24 (మనం న్యూస్)ః నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా హెడ్ పోస్టాఫీసు వద్ద మేస్త్రీలు దినసరి కూలీలు వారి సమస్యలు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భవన నిర్మాణ మేస్త్రీలు, కూలీలు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గురువారం జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు, మదీనా కాంప్లెక్స్, గర్ల్స్ కాలేజీ ప్రాంతాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, ఇల్లు కట్టుకోవడానికి అయిదు లక్షల రూపాయలు సాయం చేస్తుందని కూలీలను కౌలు రైతులకు ఆదుకుంటుందన్నారు. మేస్త్రీలు, కూలీలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఎటువంటి లబ్ది జరుగలేదని, తమ బతుకు భారమై పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ బాధ్యుడు దన్న సింగ్, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు రాజయ్య, రవి, లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం విలాస్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ భారీ, నెల్లి నరేష్,బషీర్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,ఎగ్గడి శారద,మహాలక్ష్మి,జీడి రమేష్,మెతుకు కాంతయ్య,ఇమామ్, వంగల విద్యా సాగర్,లయక్,హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి,జిలకర రమేష్,కాంపల్లి కీర్తి కుమార్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్లరికల్ సిబ్బందికి కంప్యూటర్ అలవెన్సు, ఇతర సదుపాయాలు కల్పించాలి



మంచిర్యాల,24, ఆగస్టు (మనం న్యూస్ ): సింగరేణి లో పనిచేస్తున్న క్లరికల్ సిబ్బందికి కంప్యూటర్ అలవెన్సు తో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కలిపించాలని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి క్లరికల్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆర్కే 7 ఇంక్లైన్ గని సిక్క రిప్రజెంటేటివ్‌లను ఎన్నుకున్నారు. ఆ తరువాత గని మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చి ఎన్నుకున్న వారిని పరిచయం చేశారు.ఈకార్యక్రమానికి ఏరియా సిక్కా ఉపాధ్యక్షుడు కె.సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథి ,కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్య ఇతర నాయకులు మాట్లాడారు. ముందుగా ఆర్. కే.7 గని ఫిట్ రిప్రజెంటేటివ్ గా సయ్యద్ ఇస్మాయిల్, డిప్యూటీ సూపరింటెండెంట్, అసిస్టెంట్ రిప్రెజెంటేటివ్ గా కె.జయ బాబు, సీనియర్ అసిస్టెంట్, ఏరియా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గాదె నవీన్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ లను ఎన్ను కున్నారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో మినిస్ట్రీయల్ స్టాప్ డ్యూటీ పూర్తిగా కంప్యూటర్ పైన పనిచేయడమే , కానీ కంప్యూటర్ అలవెన్స్ ను యాజమాన్యం చెల్లించడం లేదన్నారు. గతంలో మినిస్ట్రీయల్ స్టాప్ టైపింగ్ మిషన్ పైన పనిచేసేవారని, అప్పుడు టైపింగ్ అలవెన్స్ యాజమాన్యం చెల్లించేదని, వాటి స్థానం లోవచ్చిన కంప్యూటర్ పైన ప్రస్తుతం డ్యూటి చేస్తున్నారు కాబట్టి కంప్యూటర్ అలవెన్స్ కూడా విధిగా మినిస్ట్రీయల్ స్టాప్ కు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ. ర్. కే.7గని లో మినిస్ట్రీయల్ స్టాప్ చాలా తక్కువగ మంది ఉన్నారని, ఐ ఈ డి రూల్స్ ప్రకారం పూర్తి స్థాయి స్టాప్ ను నియమించా లన్నారు అలాగే సరి అయిన మౌలిక సదుపాయాలు కూడా లేవని,. దశాబ్దాల కాలం క్రితం సమకూర్చిన టేబులు , బీరువాలు కుర్చీలు , సిస్టమ్స్ ఉన్నాయని, ఈ కారణంగా క్లరికల్ స్టాఫ్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని ఇప్పటికైనా అన్ని గనులలో ఈ మౌలిక సదుపాయాలను సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా జిల్లాల రవి, ఏరియా ఫైనాన్స్ సెక్రటరీ ,సీనియర్ అసిస్టెంట్ ,సిహెచ్ పి ,బద్రి బుచ్చయ్య ,జాయింట్ సెక్రెటరీ , సీనియర్ అసిస్టెంట్ , మైన్ కు సంబంధించిన మినిస్ట్రీయల్ స్టాప్ కుమారస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి సెక్రెటరీ,ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



ముత్తారం,ఆగస్టు 24 మనం న్యూస్ : గురువారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండలం అధ్యక్షులు దొడ్డ బాలాజి ఆధ్వర్యంలో ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన జంగా సమ్మయ్య యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు,మూగ సంపత్ ముదిరాజ్ సంఘం చైర్మన్,కలవేన సదయ్య ముదిరాజ్ సంఘం వైస్ చైర్మన్,కలవేన తిరుపతి ముదిరాజ్ సంఘం కార్యదర్శి,మూగ రాజేశం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కుక్కల మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తుమ్మల శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పాండవుల స్వామి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రైమరీ స్కూల్ చైర్మన్,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 20మ ంది కాంగ్రెస్ పార్టీలో చేరగా,వారికి కాంగ్రెస్ పార్టీ కాండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎఐసిసి కార్యదర్శి,మాజీ మంత్రి,మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ,బియ్యని శివకుమార్,వాజిద్ పాషా,అల్లం కుమారస్వామి,గాదం శ్రీనివాస్,బక్కతట్ల కుమార్,కోల విజయ్,వార్డు సభ్యులు ఆకోజు అశోక్,మూడ రజిత రవీందర్,బోనగాని రమేష్,తుమ్మల లక్ష్మీసదానందం,సీనియర్ నాయకులు చొప్పరి రాజాలు,చొప్పరి సదయ్య, తోడేటి శశికుమార్,మండల రమేష్,దాసరి చంద్రమౌళి,తీగల సత్యనారాయణరావు,నరేడ్ల సదానందం,రత్న కొమురయ్య, బోయిని రాజనరసయ్య,సుధాటి సంపత్‌రావు,ఎండి రాజాక్,రత్న రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష

ముత్తారం,ఆగస్టు 24 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూరింటెండెంట్ ఆర్.మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నీరటి కర్ణాకర్ నాటు సారాయి(గుడుంబా) తయారు చేస్తూ మంథని ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా అతనిని ముత్తారం మండల ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహసీల్దార్ ముందు ఒక సంవత్సరం కాలం పాటు బైండోవర్ చేయగా మరల నాటు సారాయి తయారు చేస్తూ మంథని ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా ముత్తారం తహసీల్దార్ ముందు హాజరు పరచగా అతనికి జైలు శిక్ష విధించగా గురువారం ఆరెస్ట్ చేసి కరీంనగర్ జైలుకి రిమాండ్‌కి తరలించినట్లు ఎక్సైజ్ సిఐ జి.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నాటు సారాయి తయారు చేసిన,అమ్మినా సరఫరా చేసిన కటిన చర్యలు ఉంటాయని అవసరం అయినచో పిడి.ఎసిటి లు పెట్టబడునని ఎక్సైజ్ సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారిచే మిర్చి,పత్తి రైతులకు అవగాహన సదస్సు



ముత్తారం,ఆగస్టు 24 మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరికి చెందిన శాస్త్రవేత్తల సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మిరప,పత్తి పంట సాగు చేసే రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య సంరక్షణ చర్యల పద్ధతులపై రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్బిఎస్ మండలాధ్యక్షుడు చంద్రమౌళి మాట్లాడుతూ బిసిఐ వారు వ్యవసాయశాఖ అధికారుల సహకారంతో ఇలాంటి రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సతీష్ కుమార్,రామగిరి శాస్త్రవేత్తలు డా.శ్రీనివాస్,డా.వెంకన్న,డా భాస్కర్,డా .వినోద్, మండల వ్యవసాయశాఖ అధికారి చిందం శ్రీకాంత్,వైస్ ఎంపిపి రవీందర్‌రావు,ఆర్బిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య,బిసిఐపియు మేనేజర్లు మహేందర్,సాయి ప్రకాష్‌రెడ్డి,ఫీల్డ్ ఫెసిలిటేటర్లు యుగేందర్, రాజశేఖర్,కాల్వశ్రీరాంపూర్ బిసిఐ సిబ్బంది,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు




జమ్మికుంట, ఆగస్టు 24 (మనం న్యూస్): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని పేర్కొంటూ కరీంనగర్ లోని మంత్రి గంగుల కమలాకర్ ఇంటిని ముట్టడించేందుకు బయలుదేరేందుకు సిద్ధమవుతోన్న బిజెపి నాయకులను జమ్మికుంట పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శులు దొంతుల రాజకుమార్, పల్లపు రవి, అప్ప మధు, మొతే స్వామి, ఎండి జానీ, విజేందర్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, కైలాష్ కోటి గణేష్, బూరుగుపల్లి రాము, దేవులపల్లి నవీన్ తదితరులను అరెస్టు చేసి, పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



జమ్మికుంట, ఆగస్టు 24 (మనం న్యూస్) : దివ్యాంగుల పెన్షన్‌ను నాలుగువేల పదహారు రూపాయలకు పెంచినందుకు హర్షిస్తూ గురువారం మాచనపల్లి గ్రామంలో ముఖ్య మంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సంబరాలు చేసుకొని తామంతా కేసిఆర్ వెంటే ఉంటామని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు పోల్సాని రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు పర్లపల్లి రమేష్, కనవెన రాజమల్లు, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీకాంత్, పర్లపల్లి అశోక్ ,పర్లపల్లి నాగరాజ్, కనవెన నాగరాజు, గ్రామ శాఖ దివ్యాంగుల అధ్యక్షులు పింగిలి సత్తిరెడ్డి, ఎజ్జ తిరుపతి బిఆర్ఎస్ కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా బోగ శ్రావణి జన్మదిన వేడుకలు



జగిత్యాల, ఆగస్ట్ 24 (మనం న్యూస్ ): జగిత్యాల మాజీ మునిసిపల్ చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి ముఖ్య నాయకుల సమక్షంలో జరిగిన వేడుకల్లో శ్రావణి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి.పాటిల్ పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.జ

## సమగ్ర శిక్షణ మండల స్థాయి జెఎసి కమిటీ అధ్యక్షునిగా సుంకరి రమేష్



కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 24 మనం న్యూస్ : తెలంగాణ సమగ్ర శిక్ష రాష్ట్ర సంఘం (జెఎసి) ఆదేశానుసారం కాల్వశ్రీరాంపూర్ మండం లోని విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం మండల స్థాయి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా సుంకరి రమేష్ సిసిఓ,ప్రధాన కార్యదర్శిగా దుర్గాప్రసాద్ పిటిఐ,ఉపాధ్యక్షులుగా వి.వీరయ్య సిఆర్‌పి, కోశాధికారిగా జలిగం రమేష్ (ఎంఐఎన్),కార్యవర్గ సభ్యులుగా కే.కుమారస్వామి సిఆర్,పి.చంద్రకళ సిఆర్పి,కారుపాకల స్వామి పిటిఐ,దాసు పిటిఐ,స్పందన పిటిఐ,పాల మల్లేశం పిటిఐ,మెసెంజర్ సంపత్,సంధ్యారాణి పిటిఐజి సుమలత ఐఈ ఆర్పి,ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు పరిశీలకులుగా కురుమ శెట్టి చందర్ సిఆర్‌పి వ్యవహరించారు.